# RAF SECTOR

## NEWS CLIP

19/03/19

TO SERVE HUMANITY WITH SENSITIVE POLICING

**Rajasthan Patrika (Ahmedabad)**

# आरएएफ जवानों ने किया रक्तदान

अहमदाबाद. वस्त्राल स्थित 100 बटालियन द्रुत कार्य बल (आरएएफ) के जवानों ने शनिवार को रक्तदान किया। यह रक्त अहमदाबाद में नांदेज गांव निवासी और जरूरतमंद गर्भवती महिला को उपलब्ध कराया गया।

डॉ. निजिता व ग्राम सरपंच योगेश कुमार अदेसिंह बघेला ने बटालियन के कमाण्डेन्ट पुष्पेन्द्र कुमार से रक्तदान के लिए अनुरोध किया था। बाद में कमाण्डेन्ट के निर्देश पर बटालियन के निरीक्षक रंजन सिन्हा एवं अत्तर असलम



अयूब ने मणिनगर स्थित एल.जी. अस्पताल में रक्तदान किया, जिसे महिला जयाबेन को उपलब्ध कराया गया। बटालियन के कमाण्डेन्ट पुष्पेन्द्र कुमार के मुताबिक अपने क्षेत्र के ग्रामीणों की सुरक्षा व हर प्रकार से मदद करने के लिए तैयार हैं। यह रक्तदान की दिशा में एक पहल है।

Andhra Jyoti (Kadapa,AP.)

# పులివెందులలో పోలీసు కవాతు

పులివెందుల టౌన్, మార్చి 17 : ఎన్నికల దృష్ట్యా పులివెందుల్లో ఆదివారం ఏఎస్ఐ ప్రభాకర్ ఆధ్వర్యంలో స్థానిక పోలీసులు, సెంట్రల్ పోలీస్ ఫోర్స్ కలిసి భారీ కవాతును పట్టణంలోని పోలీస్ స్టేషన్ నుంచి పాతబస్టాండ్, పూలంగళ్ల సర్కిల్, కొత్త బస్టాండ్ మీదుగా దాదాపు 100 మంది పోలీసులతో కవాతు జరిగింది. పులివెందుల పట్టణ ప్రధాన కూడలి ప్రాంతంలో జరిగిన కవాతును ప్రజలు ఆసక్తిగా గమనించారు. వారు మాట్లాడుతూ ఎన్నికల ప్రశాంతంగా జరిగేలా ప్రజలు సహకరించాలన్నారు. శాంతి భద్రతలకు భంగం కలిగిస్తే ఉపేక్షించేది లేదన్నారు. కార్యక్రమంలో పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



పులివెందుల్లో సాగుతున్న పోలీసు కవాతు

## Eenadu (Kadapa,AP.)

# రాయచోటిలో పోలీసుల కవాతు



పోలీసు కవాతును ప్రారంభిస్తున్న సీఐ చంద్రశేఖర్

**రాయచోటి, న్యూస్‌టుడే:** సార్వత్రిక ఎన్నికల నేపధ్యంలో పోలీసులు బందోబస్తు చర్యలను ముమ్మరం చేశారు. రాయచోటికి కేటాయించిన ప్రత్యేక బలగాలతో ఆదివారం పట్టణంలో పోలీసులు పురవీధుల్లో కవాతు నిర్వహించారు. స్థానిక పోలీసు స్టేషన్ నుంచి బస్టాండు రోడ్డు, నేతాజీ కూడలి, ఠాణా, సుండుపల్లి రోడ్డు, కంసలవీధి, గాంధీబజార్, కొత్తపేట రోడ్డు ప్రాంతాలలో సుమారు 150 మంది ప్రత్యేక బలగాలు, స్థానిక పోలీసులు కవాతు నిర్వహించారు. ఎన్నికల నేపధ్యంలో పట్టణానికి భారీ బందోబస్తు ఏర్పాటు చేశామని సీఐ చంద్రశేఖర్ పేర్కొన్నారు. ఎస్సైలు ఎస్.ఎం.డి.రఫీ, హుస్సేన్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## Andhra Jyoti (Kadapa,AP.)

# శాంతి భద్రతలకు భంగం కలిగిస్తే చర్యలు



చిన్నకొామెర్లలో కవాతు నిర్వహిస్తున్న పోలీసులు

మైలవరం, మార్చి 17: ఎన్నికలు ప్రశాంత నిర్వహణకు ప్రజలు సహకరించాలని గ్రామాల్లో శాంతి భద్రతలకు భంగం కలిస్తే ఉపేక్షించే ప్రసక్తేలేదని జమ్మలమడుగు డీఎస్పీ కోలాకృష్ణన్ తెలిపారు. ఆదివారం మండల పరిధిలోని చిన్నకొామెర్ల, కల్లుట్ల, ఎ.కంబాలదిన్నె పంచాయతీల్లో డీఎస్పీ కోలాకృష్ణన్ ఆధ్వర్యంలో సెంట్రల్ పోలీసు ఫోర్స్ స్థానిక పోలీసులు కలిసి కవాతు నిర్వహించారు. ఈ సందర్భంగా డీఎస్పీ కోలాకృష్ణన్ మాట్లాడుతూ ఫ్యాక్షన్ గ్రామాలపై ప్రత్యేక నిఘా ఉంచామన్నారు. ఎక్కడ ఎలాంటి సంఘటనలు చోటుచేసుకున్నా కఠిన చర్యలు తప్పవన్నారు. ప్రజలు ఎన్నికల్లో ప్రశాంతంగా ఓటు వేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సీఆర్‌పీఎఫ్ అసిస్టెంట్ కమాండెంట్ హెచ్.ఆర్.రావు, తలమంచిపట్నం ఎస్ఐ హరిప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

Eenadu (Kadapa,AP.)

# ప్రత్యేక బలగాల కవాతు

**ప్రొద్దుటూరు, న్యూస్‌టుడే:** గ్రామీణ మండలంలో సమస్యాత్మక ప్రాంతాల్లో సోమవారం ప్రత్యేక బలగాలు కవాతు నిర్వహించాయి. గ్రామీణ మండల పరిధిలోని కానపల్లి, కొత్తపల్లి, ఖాదరాబాదు, లింగాపురం, మూలవారిపల్లె గ్రామాల వీధుల్లో వందమందికి పైగా ప్రత్యేక బలగాలు వీధుల్లో తిరగాయి. రూరల్ సీఐ భాస్కర్‌గౌడ్, ఎస్సై మంజునాథ్‌రెడ్డి పాల్గొన్నారు.



కవాతు చేస్తున్న పోలీసులు, ప్రత్యేక దళం

ప్రొద్దుట
వెలసిన శ్రీ
యంలో
కుంభాభిషేక
యాగ మహ
న్నాయి.
తాయి. ఇం
యంలో శే

## Photos of Deployment/ Fam-Ex/Adopted Village By RAF










**सी0आर0पी0एफ0 सदा अजेय, भारत माता की जय।**